News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :338 | ఖమ్మం | ఆదివారం జనవరి 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ట్రంప్ మార్గం మనకూ తప్పదు తేల్చేసిన మోదీ



పశ్చిమబెంగాల్ : అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న పశ్చిమబెంగాల్లో ప్రధాని మోదీ శనివారం సుడిగాలి ప్రచారం చేశారు. రాష్ట్రం లోని మాల్దాలో వందే భారత్ స్లీపర్ రైలుతో పాటు నాలుగు అమృత్ భారత్ రైళ్లను కూడా ప్రారంభించిన ప్రధాని, అనంతరం నిర్వహించిన బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చొరబాటుదారుల ఏరివేతకు చేపడుతున్న చర్యల్ని ప్రధాని సమర్థించుకున్నారు. రాష్ట్రంలో భారీ ఎత్తున చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారని మమతా బెనర్జీ సర్కార్ పై

వివరాలు 2లో..

## ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తత పుతిన్, నెతన్యాహు చర్చ



రష్యా : ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఫోన్‌లో చర్చించారు.

వివరాలు 2లో..



### రాష్ట్రాభివృద్ధికి కేంద్రంతో ఇచ్చిపుచ్చుకొనే

# ధోరణితో పనిచేస్తాం

- పాలమూరు ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో కట్టినవే
- గత పాలనలో ఒక్కటీ కట్టకపోగా పదేపదే విమర్శలు చేస్తున్నారు
- నాటి ముఖ్యమంత్రులు ఇక్కడి పేదరికాన్ని చూపించి అప్పులు తెచ్చారు

నాకు ఎవరూ శత్రువులు లేరు. పేదరికం, నిరక్షరాస్యత, అభివృద్ధి నిరోధకులే నా శత్రువులు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో పనిచేస్తాం. కేంద్రంతో మాట్లాడి పాలమూరుకు ఐఐఎం మంజూరు చేయించుకుంటాం.
సీఎం రేవంత్‌రెడ్డి

పదేళ్లు పాలించిన కేసీఆర్ పాలమూరుకు ఒక్క కొత్త ప్రాజెక్టు అయినా మంజూరు చేశారా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో కట్టినవేనని, గత పాలనలో ఒక్కటీ కట్టకపోగా పదేపదే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తామొచ్చాక రైతులకు పరిహారం, భూసేకరణపై దృష్టి పెట్టామని, నిధులు మంజూరు చేసి.. పనులు చేస్తున్నామని తెలిపారు.



వివరాలు 2లో..

## బీజనరల్ మహిళకు జీహెచ్ఎంసీ పీఠం




- బీసీ మహిళకు మహబూబ్‌నగర్, బీసీ జనరల్‌కు కరీంనగర్, మంచిర్యాల
- ఓసీ జనరల్‌కు వరంగల్
- ఎస్టీ జనరల్‌కి కొత్తగూడెం, ఎస్సీ జనరల్‌కి రామగుండం
- పట్టణ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక
- ఒకట్రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదల!

రాష్ట్రంలో త్వరలో జరగనున్న నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలకు మేయర్లు, చైర్‌పర్సన్ల పదవులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మొత్తం 10 కార్పొరేషన్లలో ఎస్సీ జనరల్, ఎస్టీ జనరల్‌కు ఒక్కోటి చొప్పున, బీసీలకు మూడు, అన్ రిజర్వుడ్(ఓసీ– ఓపెన్ కేటగిరీ)కు ఐదు చొప్పున కేటాయించారు. అందులో... హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జీహెచ్ఎంసీ) మేయర్ పీఠం జనరల్ మహిళకు, వరంగల్ అన్‌రిజర్వుడ్(ఓసీ)కు ప్రత్యేకించారు. కొత్తగూడెం ఎస్టీ జనరల్‌కు, రామగుండం ఎస్సీ జనరల్‌కు, మహబూబ్‌నగర్ బీసీ మహిళకు, కరీంనగర్, మంచిర్యాలలు బీసీ జనరల్కు, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ కార్పొరేషన్లు జనరల్ మహిళలకు రిజర్వు చేశారు. హైదరాబాద్,

వివరాలు 2లో..

# ట్రంప్ ఓ క్రిమినల్

## ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### ఇరాన్ లో అల్లర్లకు ఆయనే కారణం..



ఇరాన్: ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ ను ఇరాన్ ఓ క్రిమినల్ గా భావిస్తోందని అన్నారు. ఇరాన్ లో దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను ట్రంప్ ప్రేరేపిస్తున్నారని, ఇరాన్ లో నిరసనలు,

వివరాలు 2లో..



## మున్నేరు-పాలేరు లింకు కాలువకు రూ.162.57 కోట్లు

- ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్‌లలో 1.38 లక్షల ఎకరాలకు సాగునీరు
- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

మున్నేరు–పాలేరు లింకు కెనాల్ పథకానికి రూ.162.57 కోట్లు కేటాయించినట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరద ప్రమాదాలు తగ్గించడంతోపాటు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 1.38 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వెల్లడించారు. దాదాపు 9.6 కి.మీ. పొడవైన ఈ కాలువను సెకనుకు 4,500 క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకునేలా రూపొందిస్తున్నామన్నారు. 'మున్నేరు నది నుంచి

వివరాలు 2లో..

## నిజామాబాద్‌దే కాకా కప్..

### IPL ను తలపించిన టీ20 లీగ్..

రూరల్ క్రికెటర్లకు వేదిక ఇదే
కాకా వర్ధంతి రోజున ఇంటర్ డిస్ట్రిక్ట్ టీ20 లీగ్ స్టార్ట్
ఐపీఎల్ తరహాలో నిర్వహణ, గ్రామీణ ప్రతిభకు పెద్ద పీట
స్టేడియంలకు భూమి, హెచ్సీఏ నుంచి నిధులపై విజ్ఞప్తి
మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

వివరాలు 2లో..



## నేడు మేడారానికి సర్కారు!

ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో తొలిసారి హైదరాబాద్ కేబినెట్ భేటీ..




- 300 మంది అధికారులకు ఏర్పాట్లు
- భారీ భద్రత మధ్య హరిత హోటల్
- మేడారానికి సర్కారు!

వివరాలు 2లో..

## అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం..

అమరావతి, జనవరి 17: రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కానుంది. మార్చి 16 న పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది. శాఖమూరు ప్రాంతంలో ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం నిర్మిస్తున్నారు. ఈ స్మృతి వనం లోనే 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 58 రోజుల నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగులు పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఏపీ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అమరావతిలో పలు ఐకానిక్ కట్టడాలు ఉండేలా చర్యలు చేపడుతోంది.



వివరాలు 2లో..

# అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం..

మొదటి పేజీ తరువాయి

అలాగే అమరావతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, ఎయిర్ పోర్టు, స్పోర్ట్స్ సిటీ ఇలా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపడుతోంది. వీటితో పాటుగా అమరావతిలో పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ వంటి ప్రముఖుల విగ్రహాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమం లోనే అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ముహూర్తం ఖరారైంది. మార్చి 16 వ తేదీన అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ విషయాన్ని ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాజేష్ వెల్లడించారు. రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల దీక్షకు గుర్తుగా రాజధానిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డూండి రాజేష్ తెలిపారు. మార్చి 16 న ఈ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు పశ్చిమ గోదావరి జిల్లా లోని పెనుగొండ పేరును వాసవీ పెనుగొండగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మీద సంతోషం వ్యక్తం చేశారు. మరో వైపు అమరావతిలో ఏర్పాటు చేసే పొట్టి శ్రీరాములు విగ్రహానికి 'స్టాట్యూ ఆఫ్ శాక్రి ఫైస్ అనే పేరు పెట్టారు. అమరావతి రాజధాని ప్రాంతం లోని శాఖమూరులో 6.8 ఎకరాల విస్తీర్ణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం, స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నారు. మార్చి 16 న పొట్టి శ్రీరాములు 125 వ జయంతి కావటంతో.. అదే రోజున ఈ స్మృతివనంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. విగ్రహావిష్కరణ అనంతరం పొట్టి శ్రీరాములు 125 జయంతి ఉత్సవాలను మార్చి 16 నుంచి ఏడాది పొడవునా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మరో వైపు పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రాజెక్టును పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటుగా అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అయితే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పై వివిధ పార్టీల నుంచి రాజకీయ విమర్శలు వస్తున్నాయి.

# నిజామాబాద్ఎదే కాకా కప్..

హైదరాబాద్: విశాక ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకా వెంకటస్వామి మెమోరి యల్ తెలంగాణ ఇంటర్డిస్ట్రిక్ట్ టీ20 లీగ్ ఫైనల్ లో నిజామాబాద్ జిల్లా టీమ్ విజేతగా నిలిచింది. సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో జరిగిన టైటిల్ పోరులో ఖమ్మం జిల్లా జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ఎంచుకుంది. 19.5 ఓవర్లలో 114 రన్స్ కే అలౌట్ అయ్యింది. అనంతరం 115 పరుగుల టార్గెట్ తో చేజింగ్ స్టార్ట్ చేసిన నిజామాబాద్ టీం 12 ఓవర్లలోనే (ఇంకా 8 ఓవర్లు మిగిలి ఉండగానే) 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. హర్షవ ర్ధన్ సింగ్ (69 పరుగులు, 37 బాల్స్) అద్భు తమైన బ్యాటింగ్ తో రాణించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. విజేతగా నిలిచిన టీమ్ కు నిర్వాహకులు రూ.5 లక్షల ప్రైజ్ మనీ అందజేశారు.

అంతకుముందు టోర్నీలో పాల్గొన్న టీమ్ సభ్యులందరినీ మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్ర భాకర్, అజారుద్దీన్, ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు శివలాల్ యాదవ్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఏ) సభ్యులు అభినందించారు.డిసెంబర్ 22న కాకా వర్ధంతి రోజున ఈ టోర్నీని ప్రారంభించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది క్రికెటర్లు బయటికి రావాల న్న ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. గతంలో వెలుగు పత్రిక ద్వారా కూడా ఇలాంటి టోర్నీ నిర్వహించామని, ఇప్పుడు విశాఖ ఇండస్ట్రీస్ తరపున ఇంటర్ డిస్ట్రిక్ట్ టీ20 లీగ్ ఐపీఎల్ తరహాలో నిర్వ హించామని స్పష్టం చేశారు. ప్రపంచంలో క్రికెట్ ఒక పెద్ద క్రీడగా ఎదిగిందని పేర్కొన్న మంత్రి, హెచ్సీఏ నుంచి జిల్లా క్రికెట్ అసోసియేషన్లకు మరింత నిధులు కేటాయించాలని హెచ్సీఏ అధ్యక్షుడిని కోరారు.

స్టేడియంల నిర్మాణానికి భూమి అవసరమని రెవెన్యూ మంత్రికి తెలియజేశామని, వరంగల్లో ఇప్పటికే గ్రౌండ్ స్థలం సిద్ధంగా ఉందని, ఇతర జిల్లాల్లో కూడా గ్రౌండ్ల కోసం స్థలం కావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడే రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం కోసం భూమి సేకరించి నిర్మించామని గుర్తుచేశారు. కాకా వెంకటస్వామి ఉన్నపుడే టాక్సీ బెనిఫిట్ అంశంపై అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, ఆర్థిక మంత్రి చిదంబరంతో మాట్లాడి ప్రయోజనాలు సాధించామని తెలిపారు. హెచ్సీఏ ప్రతి సంవత్సరం ఇలాంటి ఇంటర్ డిస్ట్రిక్ట్ టీ20 లీగ్ నిర్వహించాలని కోరుతూ, విశాఖ ఇండస్ట్రీస్ ఎప్పటికీ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ టోర్నీలో విజయం సాధించిన జట్టుకు అభినందనలు తెలియజే స్తూ, ఎలాంటి లోపాలు లేకుండా టోర్నీ విజయవంతంగా కొనసాగిందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.

తెలంగాణ క్రికెట్ఎకు ఇదో కొత్త దిశ : పొన్నం

కాకా వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ టీ20 లీగ్ ఫైనల్ మ్యాచ్ జరగడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దాదాపు 500 మంది టాలెంట్ ఉన్న క్రీడాకారులకు ఇలాంటి టోర్నీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా బౌలింగ్, బ్యాటింగ్ లో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లకు రానున్న రోజుల్లో హెచ్సీఏ మరింత సహకారం అందించాలని సూచించారు. కాకా వెంకటస్వామి కుమా రుడిగా వివేక్ వెంకటస్వామి ఈ టోర్నీని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందని గుర్తుచేశారు. తెలంగాణ క్రీడా పరంగా ముందుండాలంటే ఎక్కడెక్కడ స్థలాలు ఉన్నాయో గుర్తించి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**ఇతర జిల్లాల్లోనూ స్టేడియాలు: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్ తరహాలో ఇతర జిల్లాల్లోనూ క్రికెట్ స్టేడియాలను ఏర్పాటు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. తమ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. కాకా క్రికెట్ టోర్నీ నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసే టోర్నీ: పొంగులేటి

విశాఖ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకా వెంకట స్వామి మెమోరియల్ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ టీ20 లీగ్ మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసిన టోర్నీగా నిలిచిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అన్ని జిల్లాలను కవర్ చేస్తూ ఈ లీగ్ నిర్వహించడం ద్వారా గ్రామీణ స్థాయి ప్రతిభకు మంచి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. మన మధ్య లేని కాకా వెంకటస్వామి గుర్తింపుగా ఆయన కుమారుడు వివేక్ వెంక టస్వామి క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి టోర్నీ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్రంతో ఇచ్చిపుచ్చుకొనే ధోరణితో పనిచేస్తాం

- మొదటి పేజి తరువాయి

జూరాలలో కొత్త వంతెన నిర్మాణానికి రూ.123 కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ఐటీ భవన సముదాయానికి సీఎం శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్‌లో రూ.1,200 కోట్లకు పైగా నిధులతో చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడ ఎంవీఎస్ కళాశాల మైదానంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి బాట సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

మా పనులకు అడ్డు తగులుతున్నారు

"నాటి ముఖ్యమంత్రులు పేదరికం చూపించి నిధులు అడిగేందుకు ప్రపంచ నాయకులను ఇక్కడికి తీసుకొచ్చేవారు. పాలమూరు వెనకబాటుకు కారణం ప్రజలకు విద్య, సాగునీరు అందుబాటులో లేకపోవడమే. ఇక నుంచి పాలమూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. దేవతలు ఏదైనా మంచి పని తలపెడితే రాక్షసుల గురువైన శుక్రాచార్యుడు.. ఆయన శిష్యులైన మారీచుడు, సుబాహుడిని పంపించి చెడగొట్టేవారు. అలాగే రాష్ట్రంలోనూ గురువు, శిష్యులు మా పనులకు అడ్డుతగులుతున్నారు. అయినా వారినెలా ఎదుర్కోవాలో మాకు తెలుసు.జడ్చర్ల మండలం చిట్టిబోయినపల్లి వద్ద ట్రిపుల్ ఐటీ భవనానికి భూమి పూజ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, రాజేశ్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, మల్లు రవి, డీకే అరుణ తదితరులు

**పుట్టి పెరిగిన ఊరును మరవకండి**

జీవితంలో ఎదగాలంటే భాష, విజ్ఞానం, కష్టపడేతత్వం, చిత్తశుద్ధి, పట్టుదల ఉండాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఒక్కో మెట్టు ఎక్కుతూ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో నేను ముఖ్యమంత్రి అయ్యా. అవకాశం వచ్చినప్పుడు ప్రజలకు ఏదైనా చేయాలని, ప్రపంచంతో పోటీ పడాలనే ఆలోచన ఉండాలి. విద్య, ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకే ప్రతి నియోజకవర్గంలో సమీకృత గురుకుల పాఠశాల, పాలమూరుకు ట్రిపుల్ ఐటీ, ఇంజినీరింగ్, లా కళాశాల ఇచ్చాం. సంవత్సరంలోపే ట్రిపుల్ ఐటీ భవనం పూర్తిచేసి క్యాంపస్‌లో మంచి వాతావరణం కల్పిస్తాం. దేశంలో ఏమూలకు వెళ్లినా తెలంగాణ వాళ్లు, పాలమూరు వాళ్లు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఉండాలి. సివిల్స్ చదివేవారికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**ఆసక్తికరంగా డీకే అరుణ.. సీఎం రేవంత్ ప్రసంగాలు..**

సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ ఒకే వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారి ప్రసంగాలు ఆసక్తికరంగా సాగాయి. తొలుత అరుణ మాట్లాడుతూ.. 'పాలమూరు అభివృద్ధిలో సీఎం బాధ్యత పెద్దది.. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయం.. ఇక్కడ కూర్చున్న వారంతా నన్ను ఓడగొట్టేందుకు గట్టిగా పనిచేసిన వాళ్లే' అని వ్యాఖ్యానించడంతో వేదికపై నవ్వులు పూశాయి. 'ఎన్నికలు అయిపోయాయి.పాలమూరు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం. సీఎంగా వచ్చిన అవకాశాన్ని నూటికి నూరుపాళ్లు సద్వినియోగం చేసుకోవాలి' అని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో ఇదే విషయం ప్రస్తావిస్తూ.. "అరుణమ్మ చెప్పింది నిజమే. దాపరికం లేదు.. నేను నిలబడితే నాలుగు సమావేశాలు పెట్టేవాడిని.. వంశీచంద్‌ను గెలిపించుకునేందుకు.. అరుణమ్మను ఓడగొట్టేందుకు 14 సమావేశాలు నిర్వహించా. కానీ, ప్రజలు ఆశీర్వదించి ఆమెను గెలిపించారు. ఎన్నికల తర్వాత రాజకీయాల్లేవు.. కుట్రలు.. కుతంత్రాల్లేవు. దేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మహబూబ్‌నగర్ ఎంపీ అరుణమ్మ.. రాష్ట్రంలో మేమున్నాం.. కేంద్రంలో వారున్నారు. సమస్యల పరిష్కారం కోసం కలిసిమెలిసి ముందుకెళ్తాం. చిల్లర రాజకీయాల కోసం ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునేది లేదు" అని అన్నారు.

**మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్ సభకు హాజరైన పార్టీ శ్రేణులు, నాయకులు**

వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ..ముందు చూపుతో ఆలోచించే గొప్ప దార్శనికుడు మన సీఎం రేవంత్‌రెడ్డి అని ప్రస్తుతించారు. 'ఆదరణకు నోచుకోని వృద్ధుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 39 ప్రణామ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు నైపుణ్య విద్య, పేదలకు ఆరోగ్య భరోసా కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ం

విద్యాభివృద్ధిలో భాగంగా 16 నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాం. 2008లో బాసరలో ఐఐఐటీ ఏర్పాటు చేసుకున్నాక ఇప్పుడు మహబూబ్‌నగర్‌లో మరొకటి ఏర్పాటు చేశారు' అని వివరించారు. కార్యక్రమాలలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, నాయకులు జితేందర్‌రెడ్డి, సంపత్‌కుమార్, శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజనరల్ మహిళకు జీహెచ్ఎంసీ పీఠం

- మొదటి పేజి తరువాయి

వరంగల్, ఖమ్మం నగరపాలక సంస్థలకు మినహా మిగిలిన ఏడింటికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు 121 పురపాలికల ఛైర్‌పర్సన్ల పదవులకు సైతం రిజర్వేషన్లను ఖరారు చేశారు. వాటిల్లో ఐదు ఎస్టీ, 17 ఎస్సీ, 38 బీసీలకు కేటాయించారు. 61 అన్‌రిజర్వుడ్(ఓసీ) అయ్యాయి. ఇందులో 116 పురపాలికలకు ఎన్నికలు జరగనున్నాయి. సిద్దిపేట, కొత్తూరు, అచ్చంపేట, జడ్చర్ల, నకిరేకల్ మున్సిపాలిటీల పాలకవర్గాలకు ఇంకా గడువు ముగియనందున ఎన్నికలు జరగడం లేదు. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి శనివారం తమ కార్యాలయంలో జాబితాలను విడుదల చేశారు. తొలుత ఎస్టీ, ఎస్సీలకు... ఆ తర్వాత బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేశామని, అనంతరం రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో లాటరీ విధానంలో మహిళా రిజర్వేషన్లను ఖరారు చేశామని వెల్లడించారు. విస్తరణ జరిగిన కార్పొరేషన్లు, పురపాలికల్లో పాత రిజర్వేషన్లే ఉన్నాయని, మిగిలిన వాటిలోనే రొటేషన్ పద్ధతిని అమలు చేశామన్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు డివిజన్లు, వార్డుల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసి జాబితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖరారైన రిజర్వేషన్ల జాబితాను శనివారం సాయంత్రం పురపాలక కార్యదర్శి శ్రీదేవి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో ఇక ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైనట్లే. రాష్ట్ర ఎన్నికల సంఘం దీనికి సంబంధించిన గెజిట్‌లను జారీ చేస్తుంది. అనంతరం ఏ క్షణమైనా షెడ్యూలును వెలువరించే వీలుంది. మేడారంలో ఆదివారం జరిగే రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పురపాలక శాఖ ఉన్నతాధికారులు ఎన్నికల తేదీలను ఖరారు చేసి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచారం ఇవ్వనున్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూలును విడుదల చేయనుంది.

**పురపాలికల ఛైర్‌పర్సన్లు ఇలా**

ఎస్టీ కేటగిరీ(5)లో జనరల్... కల్లూరు, భూత్పూర్, మహబూబాబాద్(3).

మహిళలు: కేసముద్రం, ఎల్లంపేట(2).

ఎస్సీ విభాగం(17)లో జనరల్... స్టేషన్‌ఘన్‌పూర్, జమ్మికుంట, డోర్నకల్, లక్సెట్టిపేట, మూడుచింతలపల్లి, నందికొండ, మొయినాబాద్, కోహీర్, హుస్నాబాద్(9).

మహిళలు: చొప్పదండి, హుజూరాబాద్, ఎదులాపురం, గడ్డపోతారం, ఇంద్రేశం, చేర్యాల, వికారాబాద్, మోత్కూర్(8).

బీసీ కేటగిరీ(38)లో... జనరల్: జనగామ, మద్దూర్, భూపాలపల్లి, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్, బిచ్కుంద, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, మంథని, వేములవాడ, షాద్‌నగర్, జిన్నారం, జహీరాబాద్, గుమ్మడిదల, సిద్దిపేట, హుజూర్‌నగర్, తాండూరు(19).

మహిళలు: ఇల్లెందు, జగిత్యాల, కామారెడ్డి, బాన్సువాడ, కాగజ్‌నగర్, దేవరకద్ర, చెన్నూరు, మెదక్, ములుగు, కొల్లాపూర్, అచ్చంపేట, దేవరకొండ, గజ్వేల్, దుబ్బాక, పరిగి, కొత్తకోట, ఆత్మకూర్, నర్సంపేట, ఆలేరు(19).

అన్ రిజర్వుడ్ (ఓసీ-61)లో... జనరల్: పరకాల, రాయికల్, మెట్‌పల్లి, ఎల్లారెడ్డి, జడ్చర్ల, తొర్రూరు, చండూర్, నకిరేకల్, హాలియా, కోస్గి, మక్తల్, ఖానాపూర్, భైంసా, బోధన్, సుల్తానాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, ఆమన్‌గల్లు, కొత్తూరు, నారాయణఖేడ్, అందోలు-జోగిపేట, సూర్యాపేట, తిరుమలగిరి, నేరేడుచర్ల, కొడంగల్, అమరచింత, పెబ్బేరు, వర్ధన్నపేట, పోచంపల్లి(30).

మహిళలు: ఆదిలాబాద్, అశ్వారావుపేట, కోరుట్ల, ధర్మపురి, గద్వాల, సత్తుపల్లి, వైరా, మధిర, మరిపెడ, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్, అలియాబాద్, కల్వకుర్తి, మిర్యాలగూడ, చిట్యాల, నారాయణపేట, నిర్మల్, భీమ్‌గల్, ఆర్మూర్, సిరిసిల్ల, సదాశివపేట, సంగారెడ్డి, ఇస్నాపూర్, కోదాడ, వనపర్తి, యాదగిరిగుట్ట, భువనగిరి, చౌటుప్పల్(31).

# ట్రంప్ ఓ క్రిమినల్

మొదటి పేజీ తరువాయి

అల్లర్లకు ట్రంప్ కారణం అని ఖమేనీ అన్నారు. ఈ మేరకు ఓ టెలివిజన్ ప్రసంగంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. మరో వైపు ఇరాన్ లోని నిరసనకారులకు సామూహిక ఉరిశిక్ష అమలు చేయనందుకు ఇరాన్ లోని నాయకులకు ట్రంప్ కృతజ్ఞతలు చెప్పడం విశేషం. ఇటీవల జరిగిన ఆందోళనలను వాషింగ్టన్ ప్రోత్సహించిందని ఖమేనీ ఆరోపించారు. ఇరాన్ లో చెలరేగిన అల్లర్లు, నిరసనల కారణంగా మరణాలు, నష్టం, అపకీర్తి కలిగాయని అందుకు కారణ మైన ట్రంప్ ను క్రిమినల్ గా పరిగణిస్తున్నామని ప్రకటించారు. మరో వైపు ఇరాన్ లో జరుగుతున్న పరిణామాల పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో అరెస్ట్ అయిన 800 మందికి విధించాల్సిన ఉరిశిక్షలను ఇరాన్ ప్రభుత్వం రద్దు చేయడం పై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని తాము ఎంతో గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఓ వైపు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న క్రమంలో అమెరికా అధ్యక్షుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇరాన్ లో ఆందోళనకారులకు మద్దతుగా దాడులు చేయడానికి ఇదివరకు అమెరికా సిద్ధమైంది. అయితే ప్రస్తుతం ఈ విషయంలో వెనక్కు తగ్గినట్లు తెలుస్తోంది. ఇరాన్ పై దాడి చేయడం లేదని స్వయంగా ట్రంప్ తాజాగా పేర్కొనడం ఆసక్తిని రేపుతోంది. సైనిక చర్య పై ఇప్పటి కైతే చూసి నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ పేర్కొనడం విశేషం. ఇక ఇరాన్ లో గతేడాది డిసెంబర్ లో మొదలైన అల్లర్లు, నిరసనలు క్రమంగా దేశవ్యాప్తంగా వ్యాపించాయి. ఇరాన్ కరెన్సీ విలువ కోల్పోవడం, నీటి సమస్య, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు తదితర అంశాల్లో ప్రభుత్వ వ్యతిరేకత పెరిగి నిరసనలు పెరిగాయి. అయితే ఈ అల్లర్లు, నిరసనలను ఇరాన్ ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేసింది. ఇప్పటికే వేలాదిమంది మృతి చెందినట్లు మానవ హక్కుల సంస్థలు పేర్కొన్నాయి.

# ట్రంప్ మార్గం మనకూ తప్పదు తేల్చేసిన మోదీ

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న భారీ చొరబాట్లు రాష్ట్ర జనాభా లెక్కల్ని మార్చాయని, అలాగే అనేక జిల్లాల్లో హింసకు దారితీశాయని ఆరోపించారు. రాజకీయ ప్రోత్సాహంతో ఇది పెరుగుతోందన్నారు. పశ్చిమ బెంగాల్ ముందు చొరబాట్లు అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా నిలిచిందన్నారు. అనేక అభివృద్ధి చెందిన దేశాలు చేస్తున్నట్లుగానే వీటి పై కఠిన చర్యలు అవసరమని తెలిపారు. బెంగాల్ ముందు చొరబాట్లు చాలా పెద్ద సవాలు అని ప్రధాని తెలిపారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన, సంపన్న దేశాలు డబ్బు కొరత లేకుండా ఉన్నాయి, అయినప్పటికీ అవి వలసల్ని తొలగిస్తున్నాయని మోదీ గుర్తు చేశారు. పశ్చిమ బెంగాల్ నుండి చొరబాట్లను తొలగించడం కూడా అంతే అవసరం అన్నారు. తాజాగా జరిగిన హింసాత్మక సంఘటనలను వలసల సమస్యతో ముడిపెడుతూ, చొరబాట్ల కారణంగా మాల్దా, ముర్షిదాబాద్‌తో సహా రాష్ట్రం లోని కొన్ని ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులను స్థిరపరచడానికి పాలక టిఎంసి సిండికేట్ వ్యవస్థ చురుకుగా పనిచేస్తోందని విమర్శించారు. దీని వలన అనేక ప్రాంతాలలో జనాభా మార్పులు వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తత పుతిన్, నెతన్యాహు చర్చ

మొదటి పేజీ తరువాయి

నెతన్యా హూతో మాట్లాడిన పుతిన్ ఇరాన్ తో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో పరిస్థితుల పై చర్చించారని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, భద్రత కోసం రాజకీయ, దౌత్యపర మైన ప్రయత్నాలకు సానుకూలంగా ఉన్నామని చెప్పారు. అన్ని స్థాయిల్లో సంబంధాలను కొనసాగించేందుకు ఇద్దరు నేతలు అంగీకరించారని క్రెమ్లిన్ వెల్లడించింది. అదే విధంగా, ఆర్థిక సమస్యల కారణంగా కొనసాగుతున్న నిరసనలను చల్లార్చి, దేశంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి చేస్తున్న ప్రయత్నాలను ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్ లో పుతిన్ కు వివరించారని కూడా క్రెమ్లిన్ తెలిపింది. ఇదిలా ఉండగా ఇరాన్ లో ధరల పెరుగుదల, అధిక ద్రవ్యోల్బణంతో మొదలైన నిరసనలు క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలుగా మారాయి. ఈ నిరసనల పై ప్రభుత్వ అణచివేత చర్యల వల్ల వేలాది మంది అరెస్టయ్యారు. వందలాది మరణాలు చోటుచేసుకున్నాయని సమాచారం.

# నేడు మేడారానికి సర్కారు!

: ఆదివారం (జనవరి 18) సర్కారు మేడారం వెళ్లనుంది. వనదేవతల సన్నిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అక్కడే కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. సాయంత్రం 5 గంటలకు ఈ సమావేశం నిర్వహించనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నా రు. ఇందుకోసం ఆయా శాఖల సెక్రటరీలు, అధికారులు అక్కడికి చేరుకుంటున్నారు. సాయంత్రం అక్కడి హరిత హోటల్ లో జరిగే కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో హైదరాబాద్ నగరం బయట మంత్రి మండలి సమావేశం జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇందుకోసం మంత్రి సీతక్క ఇవాళ (శనివారం ) ఉదయం నుంచి అక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం, మంత్రులు, వివిధశాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారు లతో కలిపి సుమారు మూడు వందల మంది అక్కడ బస చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 28 నుంచి వనదేవతలు సమ్మక్క, సారలమ్మ జాతర జరగనున్న నేపథ్యంలో ఈ కేబినెట్ మీటింగ్ అక్కడ ఏర్పాటు చేయడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.సీఎం పర్యటన, కేబినెట్ సమావేశం నేప థ్యంలో అక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పా ట్లు చేశారు. మునుపెన్నడూ లేనంత భద్రను ఏర్పాటు చేశారు. సాధారణంగా రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ భేటీ అవుతుంటోంది. ఈసారి సంప్రదాయానికి భిన్నంగా ఒక మారుమూల గ్రామంలోనిర్వహించడం ఇదే తొలిసారి. మేడారంలో జరగబోయే కేబినెట్ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే మేడారంలో శాశ్వత ప్రాతిపాదికన అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇందుకోసం భారీగానే నిధులు కేటాయించారు. కేబినెట్ భేటీలో మరిన్ని నిధులపై ప్రకటన ఏమైనా ఉంటుందా అనే చర్చ కూడా ఉంటుంది. రైతు భోరోసా, హ్యామ్ రోడ్ల నిర్మాణం, మున్సి పల్ ఎన్నికలతో పాటు మరికొన్ని ముఖ్యమైన అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని సమాచారం.

# మున్నేరు-పాలేరు లింకు కాలువకు రూ.162.57 కోట్లు

- మొదటి పేజి తరువాయి

ఏటా వరద నీటి సద్వినియోగంతోపాటు సుమారు 50 టీఎంసీల నీటితో ప్రాజెక్టును చేపడుతున్నాం. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలాలు అందిస్తుంది. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరు గ్రామంలో చెక్‌డ్యామ్ ద్వారా నీటిని మళ్లించి నిర్మించే ఈ పథకం ద్వారా ఎస్సారెస్పీ ఫేజ్-2 బలోపేతం చేస్తాం.అలాగే పాలేరు రిజర్వాయరు ద్వారా భక్తరామదాసు ఎత్తిపోతల పథకం కింద 70,308 ఎకరాల ఆయకట్టుకు అదనపు నీరు లభిస్తుంది. సూర్యాపేట జిల్లా మోతే ఎత్తిపోతల పథకం ద్వారా 46,712 ఎకరాల భూమికి నిరంతర సాగునీరు అందుతుంది. ఆయా జిల్లాల్లో తాగునీటి అవసరాల కోసం మిషన్ భగీరథ పథకానికి 4.7 టీఎంసీల నీటిని కేటాయిస్తున్నాం. సీతారామ ప్రాజెక్టుకు వినియోగిస్తున్న విద్యుత్తు ఛార్జీల భారాన్ని తగ్గించడంతోపాటు పాలేరు రిజర్వాయర్ కింద 2 మెగావాట్ల విద్యుత్తు ప్రాజెక్టులో విద్యుదుత్పత్తికి అవకాశం ఏర్పడుతుంది' అని మంత్రి తెలిపారు.

# వికే కోల్ మైన్ ను సందర్శించిన డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 17,** డైరెక్టర్ (ప్లానింగ్, ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ను సందర్శించారు. వారు వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు.ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి డిస్పాచ్ వివరాలను ఏరియా జిఎం ఎం. షాలేం రాజు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిఎం తో ప్రాజెక్ట్ ఆఫీసర్ వికే కోల్ మైన్ ఎంవి నరసింహారావు, మేనేజర్ రామచంద్ర మురళి ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.


# పొద్దుటూరు గ్రామంలో.స్వచ్ఛభారత్




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రొద్దుటూరు గ్రామ శివారులో ఉన్న ప్రొద్దుటూరు గ్రామ ఇలవేలుపు మా ఆరాధ్య దైవం అయినా శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారి గుడి ప్రాంగణంలో ఉన్న చెత్తచెదారం ముళ్ళకంపను తొలగించి శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారి గుడి ప్రాంగణాన్ని పరిశుభ్రపరుస్తున్న పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు

- స్వర్గీయ నందమూరి తారక రామారావు నేడు 30వ వర్ధంతి కార్యక్రమం అన్ని గ్రామాలలో నిర్వహించాలి.
- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తేలు కుంట శ్రీనివాసరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఎన్టీఆర్ 30వ వర్ధంతి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం తేదీ 18 1 2026 ఆదివారం చింతకాని మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించాలని చింతకాని టిడిపి మండల కమిటీ కోరుచున్నది అన్నగా విగ్రహాలు ఉన్న గ్రామాలలో ఆయన కి పూలమాలలు సమర్పించి ఘనమైన నివాళులర్పించాలని మరియు విగ్రహం లేని గ్రామ శాఖలు వారి యొక్క చిత్రపటానికి పూలమాల అర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని మండల కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు నందమూరి అభిమానులు విరివిగా పాల్గొని అన్నకి ఘనమైన నివాళులర్పించాలని కోరుతున్నాము

తేలు కుంట్ల శ్రీనివాసరావు

మండల టిడిపి అధ్యక్షులు చింతకాని

మరియు మండల టిడిపి కమిటీ

# సిఎం చేతుల మీదుగా 362 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు సీఎం ప్రారంభిస్తారు
- సీఎం పర్యటనపై పత్రిక సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి- 17:**పాలేరు నియోజకవర్గంలో 362 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనపై మీడియా సమావేశంలో వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం పరిధిలోని మద్దులపల్లిలో జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరణ,

ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం జనవరి 18న ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతుందని అన్నారు. సీఎం పర్యటనలో డిప్యూటీ సీఎం, ఇంచార్జీ మంత్రి శ్రీహరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజ నర్సింహాతో పాటు తాను పాల్గొంటారని తెలిపారు. 362 కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి పనులకు పాలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక కార్పోరేషన్, 6 మున్సిపాలిటీలకు సంబంధించిన రాబోయే మున్సిపల్ ఎన్నికల కోసం ముఖ్య కార్యకర్తలతో సీఎం సమావేశం నిర్వహిస్తారని, డివిజన్లు మున్సిపల్ వార్డులకు సంబంధించి ముఖ్యమైన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు.

ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ వారి కష్టాలు తొలగించే విధంగా ప్రత్యక్షంగా ప్రజల పక్షాన నిలబడి వారికి మంచి జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంతో పాటు ఉమ్మడి జిల్లాల వారీగా పరిస్థితులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.

ఎన్నికల కోసం తాము పని చేయమని, ఇందిరమ్మ ఇండ్లను ఎన్నికల కోసం ప్రారంభించలేదని, అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందిస్తామని అన్నారు. బొమ్మలు చూపే ప్రభుత్వం కాదని, ప్రజాప్రభుత్వం అని, తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేసే ప్రభుత్వం అని, కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల కార్యక్రమానికి కూడా ముఖ్యమంత్రి హాజరవుతారని మంత్రి తెలిపారు.

మేడారంలో జనవరి 28 నుంచి జనవరి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుందని, ప్రతి రెండు సంవత్సరాలకు జాతర జరగడం సర్వ సాధారణం అని, ఈ సారి జరిగే జాతరకు ప్రత్యేకత ఉందని,ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అక్కడ కాకతీయుల రాతి కట్టడాల తరహాలో సుందరీకరణ, శాశ్వత రాతి కట్టడాలను అద్భుతంగా నిర్మించామని అన్నారు. పూజారుల సూచనల ప్రకారం జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని, జనవరి 18న సాయంత్రం మేడారంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతుందని అన్నారు. కుంభమేళా తరహాలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు చేశామని అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు పంచాయతీల పై మొదటి తీర్మానం చేయాలి...



- అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు కూనవరం రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి...
- గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి.
- నివాస గృహాలపై ఉన్న 11 కెవి లైన్ తొలగించాలి.
- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.
- సిపిఎం ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశానికి వినతి పత్రం...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 17,**భద్రాచలం గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడిన పిమ్మట నిర్వహించే మొదటి పాలకవర్గ సమావేశం లో ఆంధ్రలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపే విధంగా తీర్మానం చేయాలని శివారు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజా ప్రయోజన నిర్ణయాలను తీసుకోవాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలకవర్గ మొదటి సమావేశానికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సర్పంచ్ పూణే కృష్ణ కి అందించారు. ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు కూనవరం రోడ్డు లలో సెంట్రల్ లైటింగ్ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నో ఎలాగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను పెంచడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి పాలకవర్గం తీర్మానం చేయాలని డిమాండ్ ఏజే రమేష్ భద్రాచలం పట్టణంలోని 14 వ వార్డు పరిధిలో అశోక్ నగర్ కొత్త కాలనీలో 11 కెవి లైన్ వల్ల ఇప్పటికి 15 మంది చనిపోయారని నివాస గృహాలపై ప్రమాదకరంగా ఉన్న ఆ విద్యుత్తు లైన్లను వెంటనే తొలగించాలని కోరారు. అదేవిధంగా కొత్త కాలనీలో మిషన్ భగీరథ కోసం సిసి రోడ్లందువి అలానే వదిలేయడం వల్ల మురుగునీరు రోడ్లపైకి చేరుతుందని తెలిపారు. కుర్రాడు గుట్ట పాలకేంద్రం సమీపంలో శిధిలవస్థకు చేరిన వాటర్ ట్యాంక్ ను వెంటనే కూల్చివేయాలని లేనిపక్షంలో పెను ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. జగదీష్ కాలనీ ఎంపీ కాలనీల మధ్య అసంపూర్తిగా ఉన్న కలవట్లను వెంటనే పూర్తి చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా పాలకవర్గం తీర్మానాలు చేయాలని డిమాండ్ చేశారు. ఏం సి కాలనీలలో సైడ్ నిర్మించాలని ఎల్విజీ నగర్ రాజుపేట మనుబోతుల చెరువు సుందర నగర్ తదితర శివారు ప్రాంతాలలో డ్రైన్లు రోడ్లు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా సైడ్ డ్రైన వ్యవస్థను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని యుద్ధ ప్రాతిపరికణ గ్రామపంచాయతీ సిబ్బంది పట్టణ వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దాలని కోరారు.

ప్రజా సంక్షేమ నిర్ణయాలని తీసుకుంటాం.....

పూణెం కృష్ణ భద్రాచలం సర్పంచ్

సిపిఐఎం బృందం ఇచ్చిన వినతి పత్రం పూర్తిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం గుర్తించిన సమస్యలేనని కచ్చితంగా సిపిఎం బృందం లేవనెత్తిన ప్రతి సమస్య పరిష్కారానికి పాలకవర్గం నిర్ణయం తీసుకుంటుందని భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనం కృష్ణ హామీ ఇచ్చారు. పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని ఈ నేపథ్యంలోనే కాలనీలలో పర్యటనలు కూడా పాలకవర్గం చేస్తుందని అన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై ఆయా అవార్డు సభ్యులు ద్వారా సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం నాలుగో వార్డ్ సభ్యులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు ఇరుప అనసూయ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# గణవిజయం సాధించిన వార్డ్ మెంబర్ కు ఘన సన్మానం

- ఐ కె పి సిబ్బంది



**జనవరి 17 (సీ కే న్యూస్) చేగుంట**

లిదౌల్తాబాద్ మండలం లోని గొడుగుపల్లి గ్రామం లో 7 వార్డు మెంబెర్ గా గెలిచినా సట్ట లింగంని సన్మానం చేసిన గొడుగుపల్లి మహిళా సంఘ సభ్యులు ఐకేపీ సిబ్బంది ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఏపిఎం, సిసి, సీఏ డ్వాక్రా మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ క్యాలెండర్ ను ఆవిష్కరణ, మండల విద్యాధికారి నీరజ







**జనవరి 17 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేగుంట మండల శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాధికారి నీరజ. మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, కృష్ణారావు,ఈ కార్యక్రమం లో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణ మూర్తి, రాజేశ్వర్,చల్లా లక్ష్మణ్, మల్లారెడ్డి , తిరుపతి, దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్ , పట్లూరి యాదగిరి, శ్రీనివాస్, చరణ్ దాస్,ప్రభాకర్ రెడ్డి,శివ కుమార్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, బాల్ శెట్టి రేఖా, వనిత, స్వరూప రాణి,కవిత, విజయలత, రాధా,సరస్వతి, రమాదేవి,శ్రీవాణి, భవాని,శారదా, సంధ్య రాణి,మంజు లత,హిమ వర్ష, శంకర్, సిఆర్ పి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు - జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , జనవరి -18:** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల

వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు.



ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల మూలికా వైద్యం గొప్పది...

- ట్రైబల్ మ్యూజియంకు రూ. 1 కోటి నిధులు మంజూరు...
- వెల్లడించిన మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు....
- ఐటీడీఏ పీవో బి రాహుల్ సూచనల మేరకు సెమినార్ వివరాలు తెలిపిన ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 17,**సంప్రదాయ గిరిజన వైద్యానికి ప్రాముఖ్యత ఇవ్వటం, వైద్య వ్యవస్థలో వారిని భాగస్వాములు చేయడమే లక్ష్యంతో హైదరాబాద్ లో దేశంలోనే తొలి జాతీయ గిరిజన ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసిన సెమినార్లో భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ఏరియా గ్రామాల నుంచి వనమూలికలు సేకరించే బృందాన్ని ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు పంపించడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాదులోని శాంతి వనములో వికసిత్ భారత్ లో భాగంగా నిర్వహించిన సెమినార్ లో భద్రాచలం ఐటీడీఏ బృందం పాల్గొందని ఆయన అన్నారు. ఈ సెమినార్ లో పాల్గొన్న ప్రముఖులు గిరిజనుల నిర్వహించే మూలిక వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో వైద్య సేవలకు దూరంగా ఉన్న ప్రాంతాలలో గిరిజన వైద్యులు అందించే ఔషధాలు ప్రజల ప్రాణాలు కాపాడుతున్నయని సెమినార్ లో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారని ఏపీవో జనరల్ తెలిపారు.భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ విశేష కృషి వలన ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందని మ్యూజియం మరింత అభివృద్ధి చేయడానికి మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ మోటా న్యూఢిల్లీకి రూ. 1కోటి రూపాయల ప్రతిపాదనలు గత సంవత్సరం పంపించగా మ్యూజియం మరింత అభివృద్ధి చేయడానికి రూ. 1కోటి రూపాయలు మంజూరి చేసినట్లు ఈ సందర్భంగా మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అఫైర్స్ న్యూఢిల్లీ వారు తెలియజేశారని ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ ఈ సందర్భంగా వెల్లడించారు. మ్యూజియంకు సంబంధించిన సాంస్కృతి,సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు,కట్టుబాట్ల గురించి న్యూఢిల్లీ మంత్రిత్వ శాఖ అధికారులకు తెలియజేసి మ్యూజియంకు సంబంధించిన మెమెంటోను ఏపీవో డేవిడ్ రాజ్ అందించారు.

## చేగుంటలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ, ఘనంగా




**జనవరి 17 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రంలో శనివారం, సీఎం కప్ ర్యాలీని చేగుంట స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,
తహసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో చిన్నారెడ్డి,ఎస్సై చైతన్యకుమార్, విద్యాధికారి నీరజ శనివారం ప్రారంభించారు, క్రీడాకారులకు ఉత్సాహపరుస్తూ, ర్యాలీ ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను వెలికి తీయడమే ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం అని వారు ఆన్నారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వివిధ వివిధ పార్టీల నాయకులు, సంఘాలు యువత తదితరులు పాల్గొన్నారు.

# సీపీ సునీల్ దత్ కి పెన్సిల్ స్కెచ్ అందజేసిన దాసరి విక్రమ్



కుంచెతో పోలీసుల సాహసాన్ని ఆవిష్కరిస్తున్న కానిస్టేబుల్.

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 18:**పోలీసు విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, కుంచె పడితే అద్భుతాలను సృష్టించే కళాకారుడు చింతకాని మండలం గాంధీనగర్ కాలనీకి చెందిన దాసరి విక్రమ్. ప్రస్తుతం పోలీస్ శాఖలో కానిస్టేబుల్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విక్రమ్, ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ ఐపీఎస్ పట్ల ఉన్న గౌరవంతో ఆయన చిత్రాన్ని పెన్సిల్స్కెచ్గా మలిచారు. ఈ రోజు కమిషనరేట్లో సీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఆ చిత్రపటాన్ని వారికి బహుకరించారు.

అనేక బెటాలియన్లలో కళా సంతకం:

కేవలం ఒక చిత్రపటానికే పరిమితం కాకుండా, విక్రమ్ తన కళా ప్రతిభను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక పోలీస్బెటాలియన్లలో చాటుకున్నారు. వివిధ బెటాలియన్ల గోడలపై మరియు కార్యాలయాల్లో పోలీసుల త్యాగాలు, సాహసాలు మరియు సామాజిక అంశాల గురించి ఆయన వేసిన పెయింటింగ్స్ అద్భుతంగా ఆకట్టుకుంటున్నాయి. వృత్తి పట్ల నిబద్ధతతో పాటు, కళా రంగంలో ఆయన చూపిస్తున్న చొరవను పలువురు కమాండెంట్స్ మరియు ఉన్నతాధికారులు ఇప్పటికే ప్రశంసించారు.

తన శాఖలోని సిబ్బందిలో ఇంతటి గొప్ప కళాకారుడు ఉండటంపై సీపీ సునీల్ దత్ హర్షం వ్యక్తం చేశారు. విక్రమ్ గీసిన పెన్సిల్ స్కెచ్ను చూసి అభినందించడమే కాకుండా, భవిష్యత్తులో కూడా తన కళ ద్వారా పోలీసు శాఖకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చిన్నమండవ గ్రామంలో బైక్ ర్యాలీ

- సిపిఐ మహాసభను జయప్రదం చేయండి

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జనవరి 18న ఖమ్మంలో జరిగే సభకు చిన్నమండవ గ్రామం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ పార్టీ తరపున గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు బైక్ ర్యాలీను జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరిగే 100 వసంతాల ముగింపు సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.. వందేళ్లు ప్రజల హృదయంలో కమ్యూజం నిలిచి ఉంటుందని అన్నారు సిపిఐ ఆవిర్భవం నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం , ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెన్షన్ల సమస్యల పరిష్కారానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు .. అందేలా సుదీర్ఘ పోరాటాని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్ పోరాటాలకు ప్రజల సిద్ధం చేసేందుకు రేపు అన్నగా జనవరి18 డిగ్రీ కళాశాల మైదానంలో లక్షల మందితో బహిరంగ సభ



నిర్వహిస్తున్నట్టు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు వస్తున్నారని మన గ్రామం నుంచి కూడా పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని సూచించారు ప్రతి వీధిలో బైక్స్ పై తిరుగుతూ గ్రామ ప్రజలకు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో సైదులు, స్వామి దాస్,లక్ష్మీనారాయణ, పుల్లారావు,మహాలక్ష్మయ్య, కిట్టయ్య, అప్పారావు, సాలయ్య, తిరపయ్య, అంజయ్య , యాకోబు, ప్రభుదాస్ ,సుధాకర్ , సోమయ్య,గురవయ్య మరియు పార్టీ కార్యకర్తల లు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు..

# బ్యాడ్మింటన్ సెటిల్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

.మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలో రైల్వే కాలనీ ఎన్ బి పి ఆధ్వర్యంలో సంక్రాంతి కనుమ పండుగలు సందర్భంగా ఆడిన బ్యాడ్మింటన్ సెటిల్ పోటీల్లో గెలుపొందిన వారికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు, చేతుల మీదుగా మొదటి బహుమతి,నాగలవంచ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీను,రూ.3000/-,షేక్ మహమ్మద్ పాషా,బందం త్రిళయ్,కుర 2 వఅబశ్రీశ్రీ బహుమతి అంబటి వెంకటేశ్వరావు రూ.2000/- కిన్నె, వెంకట్రావు, కిన్నెర రణా,
3 వ బహుమతి చింతకాని 2 ప్రెస్ క్లభ్ 1500/- గోనె నాగరాజు, కాసాని శేఖర్ లకు జిల్లా ప్రెస్ క్లభ్ ఉపాధ్యక్షులు గండారపు రామారావు , చింతకాని ప్రెస్ క్లభ్ 2 అధ్యక్షులు జొన్నలు గడ్డ మల్లేశ్వరి లు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం వంకాయలపాటి లచ్చయ్య, ఆలస్యం బసవయ్య, ఆలస్యం రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఇందిరా డైరీ ద్వారా అభివృద్ధి చెందాలి..




గేదెల షెడ్డు కు శంకుస్థాపన కార్యక్రమంలో సర్పంచ్ నేతాజీ.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఏర్పాటు చేసిన పథకం ఇందిరా డైరీ అని మహిళలు ఇందిరా డైరీ ద్వారా గేదెలు పెంచుకొని దినదిన అభివృద్ధి చెందాలని నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ కోరారు. శనివారం మండల పరిధిలో నేరడ గ్రామంలో కనక పూడి. కృష్ణవేణి కి ఇందిరా డైరీ ద్వారా మంజూరైన గేదెల షెడ్లు కు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మంజూరైన గేదలు యూనిట్లను ప్రతి ఒక్క మహిళ వాటిని మేపుకొని వాటి ద్వారా వచ్చే పాలను అమ్ముకొని లక్షాధికారులు అవ్వాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ యూనిట్ను ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ముత్తయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్, ఐకెపిసిసి కె.నాగమణి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, 9వ వార్డు మెంబర్ ఆమడాల. వెంకటేష్, గ్రామ దీపికలు ఉత్తమాల రాజు, షేక్ హసీనా, పంచాయతీ సిబ్బంది కనకపుడి శంకర్రావు, పెరిక మధు, శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లాటరీ పద్ధతిన మహిళా రిజర్వేషన్లను ప్రకటించిన కలెక్టర్ మన చౌదరి

జిల్లా లోని మున్సిపల్ ఎన్నికలకు మహిళా రిజర్వేషన్లను లాటరీ ద్వారా ఖరారు చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి.



**సి కే న్యూస్** త్వరలో జరుగబోయే ఎల్లంపేట్, మూడుచింతలపల్లి,అలియాబాద్ మున్సిపల్ ఎన్నికలకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసి ప్రకటించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డిఆర్ఒ హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమావేశమయ్యారు.ఎల్లంపేట్ 24 వార్డ్ లు, మూడుచింతలపల్లి 24 వార్డ్ లు, అలియాబాద్ 20 వార్డుకు గాను ఎస్ టి, ఎస్ సి, బీసీ,ఉమెన్ రిజర్వేషన్లను ప్రణాళికా శాఖ వారు ఆమోదించిన సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్మెంట్, పొలిటికల్ మరియు కాస్ట్ (ఎస్ఈఈపీసీ) సర్వే, 2024 ననుసరించి లాటరీ పద్ధతిన రిజర్వేషన్ల వివరాలను కలెక్టర్ ప్రకటించారు మరియు ఇందుకు సంబంధిశీచిన గజిట్ ని విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి,అలియాబాద్ మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి శేషులు బాల్గురు రాజేశ్వరికి గణనీవాలి.

మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 17.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బల్గూరి నరేష్ రెడ్డి వారి మాతృమూర్తి బల్గూరి రాజేశ్వరి గారు మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధిక సంఖ్యలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లి పోస్ట్ ఆఫీస్ ఎత్తివేతకు యత్నం ఆపాలి .

- ఉద్యమం తప్పదని హెచ్చరించిన స్థానికులు
- సంగిశెట్టి దేవదాస్



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 17.**వలిగొండ మండలం పరిధిలోని గోపరాజుపల్లి లో ఉన్న పోస్ట్ ఆఫీస్ ఎత్తివేసేందుకు అధికారులు నిర్ణయించడం పట్ల వలిగొండ మాల మహానాడు నాయకులు సంగిశెట్టి దేవదాసు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తీసుకోకపోతే భారీ ఉద్యమము చేపట్టక తప్పదని హెచ్చరించారు . దాదాపు 40 సంవత్సరాల నుండి గ్రామంలో కొనసాగుతున్న పోస్ట్ ఆఫీస్. ఈ పోస్ట్ ఆఫీస్ లో అనేకమంది ఖాతాదారులు ఉన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పొందేందుకు ఈ కార్యాలయం పై పూర్తిగా ఆధారపడి ఉన్నారని దేవదాసు అన్నారు. గోపరాజు పల్లి గ్రామం నుండి ఇప్పుడు కొత్తగా పోస్ట్ ఆఫీస్ ను ఇక్కడ నుండి ఎత్తివేయడానికి కుట్రలు చేయడం ఏమిటని ప్రశ్నించారు .ప్రజలకు కీలకమైన ఈ పోస్ట్ ఆఫీస్ ను యధావిధిగా కొనసాగాలని తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఉద్యమం చేపడతారని హెచ్చరించారు .అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీరాముల అప్పన్న మృత దేహానికి నివాళులర్పించిన తోట రామారావు



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:స్థానిక 47వ డివిజన్ బొక్కల గడ్డ ప్రాంత నివాసితుడు శ్రీరాములు అప్పన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.
వారి మృతి వార్త తెలిసి ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్
తోట రామారావు వెను వెంటనే వారి గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించి మృతుని పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం దహన సంస్కరణ నిమిత్తం 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.
నివాళులర్పించిన వారిలో
తోట రమేష్,గోపాల్, చిత్తకూరి తిరుపతిరెడ్డి, శ్రీరాముల విజయ్, శ్రీరాముల శ్రీనివాస్, గరిగల అంజి, పొదిలి కోటేశ్వరరావు, కిషన్ నాయక్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో పొంగులేటి 'కాషాయ' కవాతు.

- కాంగ్రెస్ సర్కార్‌పై పొంగులేటి సుధాకర్ రెడ్డినిప్పులు.




సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 18.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలన, పూర్తిగా విఫలమైన శాంతిభద్రతలకు వ్యతిరేకంగా బళ్లారిలో జరిగిన భారీ నిరసన సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల కో-ఇన్‌చార్జ్ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. రెండు దక్షిణాది రాష్ట్రాలకు కో-ఇన్‌చార్జ్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పొంగులేటి, బళ్లారి వేదికగా కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అడుగంటిన న్యాయం, ప్రజల రక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ జరిగిన ఈ మహాధర్నాలో ఆయన అగ్రభాగన నిలిచి కార్యకర్తల్లో సమరోత్సాహాన్ని నింపారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి... కర్ణాటక మాజీ సీఎం బసవరాజు బొమ్మై, రాష్ట్ర అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర, ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, శ్రీరాములు, గాలి జనార్ధన్ రెడ్డి వంటి ఉద్ధండులతో కలిసి వేదిక పంచుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో-ఇన్‌చార్జ్ హోదాలో పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ, సిద్ధరామయ్య పాలనలో రాష్ట్రం నేరాలకు నిలయంగా మారిందని, సామాన్యుడికి రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోనూ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని అక్కడి శ్రేణులు ఈ సందర్భంగా కొనియాడాయి.
కాంగ్రెస్ అవినీతి, అరాచక పాలనను అంతం చేసి, కర్ణాటకలో తిరిగి జవాబుదారీతనం కలిగిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేదాకా బీజేపీ పోరాటం ఆగదని పొంగులేటి స్పష్టం చేశారు. బళ్లారిలో జరిగిన ఈ నిరసన ద్వారా కర్ణాటక రాజకీయాల్లో పొంగులేటి సుధాకర్ రెడ్డి తన వ్యూహాత్మక పాత్రను మరోసారి చాటిచెప్పారు. ఆయన పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన




జనవరి (17) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
నారాయణఖేడ్ పట్టణంలో శనివారం 'అరైవ్ అలైవ్ణ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఈ-తక్షశిల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన మరియు రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, విద్యార్థులు చిన్నతనం నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ప్రతి వాహనదారుడు మోటార్ వెహికల్ యాక్ట్ను తెలుసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే ప్రాణాలను కాపాడుకోగలమని తెలిపారు. విద్యార్థులు కూడా నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రీశైలం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది సభకు సర్వం సిద్ధం

- కదులుతున్న అరుణ సైన్యం



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు సర్వం సిద్ధమైంది. జనవరి 18న ఆదివారం ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరగనుంది. ఎస్ఆర్అండ్ బి జిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ బహిరంగ సభకు ఆహ్వాన సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఖమ్మం జిల్లాలో ఇంత వరకు ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో సభను నిర్వహించేందుకు ఆహ్వాన సంఘం తగు ఏర్పాట్లు చేస్తుంది. 60 అడుగుల డిజిటల్ వేదికను తయారు చేసింది. సుదూర ప్రాంతం నుంచి కూడా వేదిక కనిపించే రీతిలో ఏర్పాట్లు చేశారు. కళాశాల మైదానంలో విద్యుత్ దీపాలు అమర్చారు. 40 వేల మంది కూర్చునేవిధంగా కుర్చీలను ఏర్పాటు చేశారు. ముందు భాగంలో జనసేవాదళ్ మహిళలు, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖమ్మం నగరం మొత్తం ఎర్ర తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రదర్శకులు ఇబ్బందులు పడకుండా దారి పొడవునా మంచినీటి సౌకర్యం కల్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, ఆహ్వాన సంఘ బాధ్యులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.
మూడు ప్రదర్శనలు : సిపిఐ శతాబ్ది సభ సందర్భంగా ఖమ్మంలో మూడు వైపుల నుంచి ప్రదర్శనలు రానున్నాయి. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి బయలుదేరుతుంది. ఈ ప్రదర్శనలో ముందు భాగాన రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తల కవాతు ప్రారంభమవుతుంది. కవాతు వెనక కళాకారుల ప్రదర్శన ఆ తర్వాత బంజారా, కోయ నృత్యాలు, డప్పు దళాలు, వృత్తి సంఘాల ప్రదర్శన ఉంటుంది. దీనికి బాగం హేమంతరావు నేతృత్వం వహిస్తారు. రెండవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమవుతుంది. వైరా రోడ్డు మీదుగా వచ్చే వాహనాల ద్వారా వచ్చిన ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు డి. రాజా, కూనంనేని సాంబశివరావు, ఎస్ కె సాబీర్ పాషా, జమ్ముల జితేందర్రెడ్డి నేతృత్వం వహిస్తారు. మరో ప్రదర్శన ఖమ్మం నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్రదర్శనలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, పాలేరు నియోజక వర్గాలతో పాటు రైళ్ల ద్వారా వచ్చిన కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ ప్రదర్శనకు ఏపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరులు నేతృత్వం వహిస్తారు.
సభకు హాజరుకానున్న కేంద్ర నాయకత్వం : బహిరంగ సభకు కేంద్ర కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ, కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నారు. జాతీయ కార్యదర్శి డి. రాజా, అమర్ జిత్ కౌర్, బికె టాంగో, రామకృష్ణ పాండా, అనిరాజా, గిరిశర్మ, కె. ప్రకాష్బాబు, సందోష్కుమార్, సంజయ్కుమార్, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ హాజరుకానున్నారు.
రెండు గంటలకు ప్రదర్శన :
ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజాతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొనే అవకాశం ఉంది.

# మున్నేరు జల దోపిడి ఆపాలి

- 98 జిఓను వెంటనే రద్దు చేయాలి
- నేడు గార్ల బంద్‌కు పిలుపు
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య




సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 18: మున్నేరు జల దోపిడీని అరికట్టాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యంత కీలకమైన మున్నేరు పరీవాహక
ప్రాంత రైతాంగ ప్రయోజనాలను పక్కన బెట్టి, 5వ షెడ్యూల్ ప్రాంతాల హక్కులు,
పెసా చట్టం ఉల్లంఘిస్తూ 10 టీఎంసీల మున్నేరు జలాలను మున్నేరు - పాలేరు లిం
క్ కెనాల్ ద్వారా రెండు పంటలు పుష్కలంగా పండుతూ నాగార్జున సాగర్ ఆయకట్టగా వున్న పాలేరు చెరువుకు తరలించడం అన్యాయం, అక్రమమని అన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం నుండి ప్రవహిస్తున్న మున్నేరుపై దుబ్బగూడెం - మద్దివంచ గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్ నుండి మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ (గ్రావిటీ కాలువ) ప్రారంభించబడి గార్ల మండలంలోని బుద్ధారం సమీపంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాల్వకు అనుసంధానం చేయడం ద్వారా పాలేరు చెరువుకు 10 టీఎంసీల నీటిని తరలించనున్నారని తెలిపారు. ఇందుకు గాను 2025, మే 17,న మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ నిర్మాణానికి 162.54 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 98ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ జీఓను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్నేరు-పాలేరు లింకు కెనాల్ నిర్మాణం కోసం గార్ల మండలంలో 9.5 కిలోమీటర్ల పొడవున భారీ కాలువ తవనున్నారని, దీని కింద చిన్న సన్న కారు పేద, గిరిజన
రైతులు 350 ఎకరాల వ్యవసాయ సాగు భూములను కోల్పోనున్నారని పేర్కొన్నారు.
ఒక చుక్క నీరు కూడా మున్నేరు పరివాహక ప్రాంత రైతాంగానికి ఇవ్వడం లేదన్నారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం నియోజిక వర్గాలలో 60 వేల ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు తాగునీరు అందించాల్సిన మున్నేరు ప్రాజెక్ట్‌ను 60 సంవత్సరాలుగా ప్రభుత్వాలు చారిత్రక నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 131.67 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ తేది 24.06.2009న జీవో నెంబర్ 1076 ను విడుదల చేసిందని, ఇంతవరకూ మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని
విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాన్ని
సీతారామ ప్రాజెక్ట్ ఆయకట్టులో కలుపుతూ కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనీ,
స్వార్థ పూరిత రాజకీయ ప్రయోజనాలకు సీత రామ ప్రాజెక్ట్ బలిపశువుగా మారి
మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతానికి సీతారామ జలాలు రాకుండా పోయాయనీ
అన్నారు. సీత రామ ప్రాజెక్ట్ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో
చేసిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాల్సి వుండగా అదే తప్పిదాన్ని యథాతథంగా కొనసాగించడం ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యానికి, తెలితక్కువ తనానిన్ని
తేటతెల్లం చేస్తుందన్నారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలో నిర్మించనున్న
మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పాలేరులో వర్చువల్‌గా చేయనున్న శంకుస్థాపన నిలిపివేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మున్నేరు ప్రాజెక్టు, మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ తదితర నీటి ప్రాజెక్ట్ ల విషయంలో ఆయా ప్రాంతాల నీటి అవసరాలను, చారిత్రక, భౌతిక, వాస్తవిక అంశాలను వెల్లడించకుండా ఖమ్మం జిల్లా మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఐదవ
షెడ్యూల్ పరిధిలోకి వచ్చే గార్ల మండల ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామసభల అనుమతి
లేకుండా మున్నేరు - పాలేరు లింక్ కెనాల్, నిర్మాణం చేపట్టడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో చట్టం ప్రకారం గ్రామసభల ముందస్తు అనుమతి
తప్పనిసరి అని, దీనిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. దీనికి
నిరసనగా ఆదివారం గార్ల బంద్‌కు పి లుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ
మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మున్నేరు జలసాధన సమితి కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభయలు కందునూరి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ ఏడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు జడ
సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు కత్తి సత్యం, తెలంగాణ జన సమితి
రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, బిఆర్ఎస్ గార్ల మండల
కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ మండల కార్యదర్శి గుగలోత్ సక్రు, బిజెపి గార్ల మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ, టీజేఎస్ ఖమ్మం జిల్లా నాయకులు మాదా శ్రీనివాసరావు, బట్టు రాజేందర్, గడ్డం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ శుభ్రత కార్యక్రమానికి సర్పంచ్ శ్రీకారం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం తిరుమలపురం గ్రామంలోని డ్రైనేజీ కాల్వలు మురుగునీటితో నిండిపోయి, దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమలు, ఈగలు, ఇతర క్రిమికీటకాలు పెరిగి, వ్యాధులు ప్రబలుతున్న పరిస్థితి నెలకొంది.
ప్రజల ఆరోగ్యం దృష్ట్యా, తక్షణమే స్పందించి, కాల్వలను శుభ్రపరిచారు. దీంతో కాలనీప్రజలు గ్రామ సర్పంచ్ ను అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు సెక్రటరీ ఉమారాణి, సరస్వతి, పంచాయతీ సిబ్బంది సీతారాములు పాల్గొన్నారు





# మేడారంపై పోలీసుల డేగ కన్ను

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క
- 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా
- భద్రత విషయంలో ఎలాంటి రాజీ వద్దు



సి కె న్యూస్ ప్రతినిధి:మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, అక్కడి నుంచి కొనసాగుతున్న భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.
జాతర ప్రాంతం అంతటా సుమారు 450 సీసీ కెమెరాల ద్వారా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై జాతర ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలు, భక్తుల రాకపోకలు, జనసాంద్రత పరిస్థితులను మంత్రి సీతక్క ప్రత్యక్షంగా వీక్షించారు.
ఈ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులు ఎలా స్పందిస్తారు, ముందస్తు చర్యలు, సన్నాహాలు ఏమిటన్న అంశాలను పోలీస్ అధికారులు మంత్రికి వివరించారు.
భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రతి చిన్న అంశాన్ని కూడా అప్రమత్తతతో పర్యవేక్షించాలని మంత్రి సీతక్క పోలీస్ అధికారులకు స్పష్టంగా ఆదేశించారు.
భక్తులు నిర్భయంగా, ప్రశాంతంగా జాతరలో పాల్గొనేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలని, పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆమె పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కర్నల్ పల్లి శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవానికి

ఆహ్వాన పత్రిక, కమిటీ ఛైర్మన్



జనవరి 17 (సీ కే న్యూస్) చేగుంట/చేగుంట మండల్ కర్ణంపల్లి గ్రామంలో జరుగనున్న రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం, జనవరి 15 నుండి 19వరకు జరిగే శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయము 26వ వార్షికోత్సవ మహెూత్సవము కార్యక్రమానికి రావాలని చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు, కర్ణంపల్లి ఆలయ కమిటీ ఛైర్మెన్ శ్రీ దుర్గ దేవి రాములు గౌడ్, ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం 9వ డివిజన్ లో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



సి కె న్యూస్ ప్రతినిధిపెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పొరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని, మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు.

టీ.డీ.ఆర్. విధానం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు.

నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు....

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -18:ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

శనివారం రాత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పైలాన్ ఆవిష్కరణ, నర్సింగ్ కళాశాల వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి తప్పులు జరగకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన లో డిప్యూటీ సీఎం, మంత్రులు, ఇతర వివిఐపి, వీఐపీలు పాల్గొంటారని తెలిపారు.

ఈ తనిఖీలో మంత్రి వెంట ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఖేడ్ ముస్లిం కమిటీ...




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జనవరి (17) సి కె న్యూస్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి. నియోజకవర్గం లోని నారాయణఖేడ్ ముస్లిం కమిటీ తరపున నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం జరిగింది ఇందులో భాగంగా గత కొన్ని రోజుల క్రితం జరిగిన షార్ట్ సర్క్యూట్ తో చనిపోయిన వారి కుటుంబానికి కమిటీ తరఫున 50,000 రూపాయలు మరియు నిరుపేద కుటుంబ ఆడపడుచు పెళ్లికి 20000 వేల రూపాయలు నిరుపేద ఆసుపత్రి ఖర్చులకి 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ మాజీ చైర్ పర్సన్ అనంత్ స్వరూప్ శెట్కార్ మరియు కమిటీ అధ్యక్షులు వసీం కతీబ్, వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఫిరోజ్, అక్బర్ ఖాన్, ముక్రం ఖాన్, జాయింట్ సెక్రటరీ ఇసాక్, అడ్వైజర్, ఇస్మాయిల్, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ మజీద్ మొహమ్మద్ మజీద్, ఫయాజ్, మజీద్ అధ్యక్షులు ఢిల్దార్ ఖాన్, హాశం తదితరులు పాల్గొనడం జరిగింది..

# కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యం




- కమ్యూనిజం అజరామరం
- పోరాట పంథా మార్పు అనివార్యం
- యువత ఓ చట్రంలో బిగుసుకు పోవటం సరైంది కాదు
- కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే..!
- ప్రజల్లో చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి
- శతాబ్ది ఉత్సవాలు ఓ చారిత్రక ఘట్టం
- సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య
- సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మంలో జరపటం చరిత్రాత్మక ఘట్టం
- టీడబ్ల్యూజేఎఫ్ 'మీట్ ద ప్రెస్'లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం : కమ్యూనిస్టుల ఐక్యత అవశ్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిజం అజరామరమని పేర్కొన్నారు. ప్రజల్లో మరింత చైతన్యం కోసం కమ్యూనిస్టులుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మం వేదికగా జరుపుకోవడం చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. యువత ఓ చట్రంలో బిగుసుకు పోవడం సరైంది కాదని తెలిపారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న కార్మిక, కర్షక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశంపై పోరాడుతానని కూనంనేని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు సాంబశివరావు సమాధానమిచ్చారు.

**జర్నలిస్టులు పంజరంలో చిలుకలు**

జర్నలిస్టులు పంజరంలో చిలికల లాంటి వారని కూనంనేని అభివర్ణించారు. వార్తలు రాసే విషయంలో జర్నలిస్టులు అనేక ఒత్తిడులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. జర్నలిస్టుల్లో అనేక మంది దుర్భర జీవితాలు అనుభవిస్తున్న దృష్ట్యా వారిని ఆదుకోవాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న ముఖ్యమంత్రి దృష్టికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను తీసుకువెళ్తానని, శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని తెలిపారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు సంబంధించిన జీవో నెంబర్ 252 సవరింపు అంశాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని, కార్మిక కర్షకులు ప్రస్తుతం అనుభవిస్తున్న అనేక ఫలాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అన్నారు.

**సంపదను దోచుకునేవారు దేశభక్తులు**

అటవీ సంపదను, ప్రజల శ్రమను దోచుకునేవారు దేశభక్తులుగా చెలామణి అవుతున్నారని, హక్కుల కోసం పోరాటాలు చేసేవారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాలు చేసేవారిని అణచివేసేవారు చట్టసభల్లో ఉన్నారని అంతిమంగా నేర ప్రవృత్తి కలిగినవారు, దోపిడీ చేసేవారు, డబ్బులు సంపాదించుకునేవారు దేశభక్తులుగా సమాజంలో స్థానం సంపాదించుకుంటున్నారని ధ్వజమెత్తారు. కాళోజీ చెప్పినట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక లాగా.. ఒక్క కమ్యూనిస్టు లక్షల కోట్ల మెదళ్లకు మేథ అన్నారు. కమ్యూనిస్టుల విధానాలు, సిద్ధాంతాలు, త్యాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లాలన్నారు.

**కమ్యూనిస్టుల ఐక్యతే అభిమతం**

ఎన్నికల్లో పొత్తులు, ఎత్తులు ఎలా ఉన్నా... బూర్జువా పార్టీలతో స్నేహం చేయాల్సి వచ్చినా అవి ఎలక్షన్ల వరకు మాత్రమేనని, కమ్యూనిస్టుల ఐక్యతే తమ అభిమతమని కూనంనేని స్పష్టం చేశారు. మనుషులున్నంత కాలం కమ్యూనిజం ఉంటుందని చెప్పారు. అనేక దేశాల్లో ఎర్రజెండాలు ఏకమై రాజ్యాధికారాన్ని సొంతం చేసుకున్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఐక్యత ప్రజల కోరిక అన్నారు. దేశానికి, సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. బూర్జువా పార్టీలతో సందర్భోచితంగా కలవడం అనివార్యమని పేర్కొన్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఆయా పార్టీలతో కలిసి పనిచేయడం జరుగుతుందని, పొత్తు పెట్టుకున్నా ఆశించిన స్థానాలు దక్కకపోవడంతో నిరాశ తప్పడం లేదన్నారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ ఎన్నికల్లో పోటీ చేసినా నెగ్గుకు రాలేని స్థితి ఉందన్నారు. ప్రభుత్వానికి మిత్రపక్షంగా ఉన్నా అప్రజాస్వామిక పోకడలను ఎప్పటికప్పుడూ ఎత్తిచూపుతూనే ఉన్నామన్నారు. తెలంగాణ వచ్చాక కనీసం నిరసన తెలిపే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు.

**సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు: బాగం హేమంతరావు**

సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో భారీ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. భారీ బహిరంగ సభతో పాటు ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. సభకు రెండు రాష్ట్రాల కామ్రేడ్స్ తో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు కూడా హాజరవుతున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని, ముగింపు వేడుకలు మాత్రం ఖమ్మంలో జరుపుతున్నామని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, ఉద్యమాలు ప్రజలకు వివరించి ముందుకు సాగనున్నామన్నారు. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి సౌహార్ద సందేశం ఇస్తారని వెల్లడించారు.

**వేడుకల్లో పాలుపంచుకోవడం సంతోషంగా ఉంది: దండి సురేశ్**

శతాబ్ది ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా తాను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్దంగా ఏర్పాటు చేసుకుని ముందుకుసాగుతామని ఖమ్మం జిల్లా సీపీఐ కార్యదర్శి దండి సురేశ్ అన్నారు. ఉద్యమాలకు ఊపిర్లూదిన ఖమ్మంలో ఈ వేడుక నిర్వహించడం ఆనందంగా ఉన్నారు. పార్టీ ప్రతిష్టను మరింత పెంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కూరాకుల గోపి, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు తురగ రాజేంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాధవ్, నూకల రామచంద్రమూర్తి, స్టేట్, జిల్లా కమిటీ, నియోజకవర్గ కమిటీ నాయకులు నాగేందర్ రెడ్డి, మధుశ్రీ , జానీపాష, భారతి , ఫయాజ్ , భూక్యా గణేశ్ , అర్షద్ , యూసుఫ్ , జాకీర్ , వడ్డె గణేశ్ , వడ్డే పృథ్వి, కొత్త యాకేశ్ , మహేశ్ , సతీష్ , రమేశ్ , పత్తి శ్రీను , వినయ్ , ధనాల రవి , హరీష్ , సీవీఆర్ రవి , గోపి , బ్రహ్మం, షకీల్ , మురళీరెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అర్వపల్లి శివారులోని హజరత్ సయ్యద్ మౌలాలి బాబా దర్గా ఉర్సు గంధోత్సవం ఎంతో ఘనంగా జరిపారు

సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్ :అర్వపల్లి హజరత్ సయ్యద్ మౌలాలి బాబా దర్గా ఉర్సు ఎంతో ఘనంగా భక్తులు ఉర్సు ఉత్సవంలో పాల్గొన్నారు హజ్రత్ సయ్యద్ ఖజానాసిరుద్దీన్ బాబా గారి దర్గా నుండి హజరత్ సయ్యద్ మౌలాలి బాబా గారికి ఊరేగింపుతో భక్తులు గంధం భక్తిశ్రద్ధలతో కవాలి తో మత పెద్దలు డప్పు చప్పులతో ఎంతో ఘనంగా కవాలి పాటలతో భక్తి శ్రద్ధలతో బాబా గారికి గంధం సమర్పించడం జరిగింది కులమతాలకు అతీతంగా వేలాది మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నారు 16వ తారీకు గంధం ఉత్సవం జరుపుకొని 17 తారీకున దీపారాధన కార్యక్రమం నిర్వహించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో బాబా గారిని మొక్కులు చెల్లించుకున్నారు ఎంతో ఘనంగా బాబా గారికి పూలచెదరు గంధం సెంటు తో అలంకరించారు బాబా గారి సేవలను భక్తులు కొని ఆడారు

దర్గా వ్యవస్థాపకులు ముజవరి సయ్యద్ అంజాద్ హుస్సేన్, , సయ్యద్ మాషు హుస్సేన్, సయ్యద్ ఇర్ఫాన్ హుస్సేన్, సయ్యద్ రిజ్వాన్ హుస్సేన్, ముస్లిం మైనార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సయ్యద్ అజీజ్, దస్తగిరి, ఆలేరు నుండి బాబాగారు అభిబు జానీ.బాబా సత్తయ్య, అలి. హుమ్మయ్య, శ్రీను రమేష్ నవీన్ అజీజ్,మునీర్ జావీద్, ఇస్మాల్ మధు,నరసింహ నాగరాజు, పాండు, వెంకన్న,నసీమ, ఓలమ్మా స్వతి సత్తయ్య మురలి,యాకుబ్ సోమయ్య, భక్తిశ్రద్ధలతో బాబా గారికి సేవలను అందించారు




## చిన్నారులు, మహిళల భద్రతకు పెద్దపీట -సైబరాబాద్ పోలీస్ విస్తృత చర్యలు

శేరిలింగంపల్లి, జనవరి 17: సీ కే న్యూస్ ప్రతినిధి,మహిళలు, చిన్నారుల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 10.01.2026 నుండి 16.01.2026 వరకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టినట్లు విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ శ్రీమతి సృజన కరణం తెలిపారు.

ఆపరేషన్ స్మైల్-- లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 50 జువెనైల్ జస్టిస్ చట్టం కేసులు నమోదు చేసి, మొత్తం 226 మంది పిల్లలను---220 మంది బాలురు, 6 మంది బాలికలను---విజయవంతంగా రక్షించినట్లు తెలిపారు.

అదేవిధంగా షీ టీం బృందాలు ఈ వారంలో 139 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 29 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 28 మందిపై పెట్టి కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మహిళల నుండి అందిన 19 ఫిర్యాదులను కూడా షీ టీం బృందాలు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాయి. కుటుంబ కలహాల పరిష్కారంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడీఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా 13 కుటుంబాలను తిరిగి కలిపి, వారి జీవితాల్లో సంతోషాన్ని నింపినట్లు వెల్లడించారు.

సైబరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలపై వేధింపులు, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, వెంబడింపులు, భిక్షాటన, సైబర్ మోసాలు వంటి అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, మొత్తం 2,802 మంది ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.




అలాగే మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్--100, సైబర్ సహాయం కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించినట్లు డీసీపీ సృజన కరణం పేర్కొన్నారు.

# నల్లజీలకర్రతో కీళ్లనొప్పులకు చెక్!

చలికాలంలో పెరిగే బరువును చూసి ఆందోళన చెందుతున్నారా? కీళ్లనొప్పులు వేధిస్తున్నాయా? అయితే మీ వంటగదిలోని నల్ల జీలకర్రను ఒకసారి నమ్మండి. పురాతన కాలం నుండి ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. చలికాలం వచ్చిందంటే చాలు.. వేడివేడి బజ్జీలు, సమోసాలు వంటి వేయించిన ఆహార పదార్థాలు తినాలనిపిస్తుంది. అదే సమయంలో చలి వల్ల శారీరక శ్రమ తగ్గిపోతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోయి బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలన్నింటికీ వంటగదిలో ఉండే నల్ల జీలకర్ర ఒక అద్భుతమైన పరిష్కారం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో వ్యాయామం తగ్గడం వల్ల శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. నల్ల జీలకర్ర శరీరంలో కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ఇది సహజంగా బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని నియంత్రించడానికి సహాయపడుతుంది. చలికాలంలో రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. నల్ల జీలకర్ర శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీనివల్ల రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. సాధారణంగా ఈ సీజన్‌లో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. నల్ల జీలకర్ర జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణమవడమే కాకుండా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. చలికాలంలో చాలా మందిని వేధించే ప్రధాన సమస్య కీళ్ల నొప్పులు. నల్ల జీలకర్రలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలోని



వాపులను తగ్గించి, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి ఇందులోని యాంటీఆక్సిడెంట్లు సహాయపడతాయి. ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. నల్ల జీలకర్రను దోరగా వేయించి పొడి చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం అర టీస్పూన్ పొడిని గోరువెచ్చని నీటిలో లేదా తేనెతో కలిపి తీసుకోవచ్చు. మీరు తాగే టీలో కూడా చిటికెడు పొడిని కలుపుకోవచ్చు.

# చపాతీ, రైస్ డిన్నర్‌లోకి ఏది మంచిది





మారుతున్న జీవనశైలితో జనాలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో డయాబెటిస్ కూడా ఒకటి. ఒకప్పుడు కేవలం వయస్సు మళ్లిన వారిలో మాత్రమే కనిపించే ఈ సమస్య ఇప్పుడు యువకుల్లో కూడా కనిపిస్తుంది. అయితే దీన్ని నియంత్రించేందుకు సరైన ఆహారం ఎంతో ముఖ్యం. మారుతున్న ఆహారపు అలవాట్లు, లైఫ్ స్టైల్ కారణంగా చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇందులో చాలా మంది ఫేస్ చేసే ప్రధాన సమస్య డయాబెటిస్. దీన్ని నియంత్రణలో ఉంచుకోవాలంటై సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే డయాబెటీస్ ఉన్నవారు నైట్ డిన్నర్‌లోకి చపాతీ, రైస్ తినే విషయంలో చాలా గందరగోళానికి గురవుతారు. వీటని తినడం వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు పెరుతాయని భావిస్తారు. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ రెండు ఆహారాలు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి.

వీటిని సరైన క్రమంలో తీసుకుంటే రెండు ఆరోగ్యానికి ప్రయోజనకరంగానే ఉంటాయని వారు చెబుతున్నారు.

ఒక కప్పు రైస్‌లో దాదాపు 50 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉండగా , చపాతీలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బియ్యం కంటే చపాతీలో దాదాపు 2 గ్రాముల ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. గోధుమ పిండితో తయారు చేసిన చపాతీలో బియ్యం కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఒక చపాతీలో దాదాపు 71 కేలరీలు, 3 గ్రాముల ప్రోటీన్, 0.4 గ్రాముల కొవ్వు, 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బియ్యంలో గోధుమ కంటే భాస్వరం, మెగ్నీషియం తక్కువగా ఉంటుంది. ఇది ఫోలేట్, ఐరన్ రెండింటిలోనూ సమానంగా ఉంటుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు రెండింటినీ తినవచ్చు. కానీ వాటిని సరైన పరిమాణంలో తీసుకోవడం మఖ్యం.

చపాతీలు తినడం వల్ల అన్నం మోతాదును నియంత్రించడం సులభం అవుతుంది. రెండు చపాతీలతో భోజనం ముగించడం ఉత్తమం. జొన్నలు, సజ్జలు, రాగులు వంటి మిశ్రమ ధాన్యాలతో తయారు చేసిన చపాతీలలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల అవి మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. శుద్ధి చేయని, తక్కువ గ్లైసెమిక్ సూచిక కలిగిన తృణధాన్యాల పిండిని ఎంచుకోవడం మంచిదని నిపుణులు అంటున్నారు .

# షుగర్ ఫ్రీ బిస్కెట్లు సైతం డయాబెటిస్‌కు కారణమవుతాయా?



ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు.

ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు. దీనివల్ల ప్రజలు ఏమి తినాలి. ఏమి తినకూడదు అని ఆలోచిస్తున్నారు. ఈ సందిగ్ధతను సద్వినియోగం చేసుకుని, మార్కెట్ చక్కెర రహిత ఉత్పత్తులతో నిండిపోయింది. బిస్కెట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీం, స్వీట్లు ఇలా దాదాపు ప్రతిదీ చక్కెర రహితంగా లేబుల్స్ అందుబాటులోకి వచ్చాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా వీటిని సంకోచం లేకుండా తింటారు. వాటిలో చక్కెర లేనందున, తమ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా పెంచుకోగలరని ఆలోచిస్తారు? అయితే, "చక్కెర రహిత" అనే పదం తరచుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రజలు తరచుగా చక్కెర రహిత బిస్కెట్లను పూర్తిగా ఆరోగ్యకరమైనవిగా భావిస్తారు. ప్రతిరోజూ తినడం ప్రారంభిస్తారు. అయితే నిజం దీనికి విరుద్ధంగా ఉంటుందంటున్నారు వైద్యులు. చాలావరకు చక్కెర రహిత బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయడం జరుగుతుంది. వాటిలో తెల్ల చక్కెర లేకపోయినా, శుద్ధి చేసిన పిండి రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. వాటిలో తరచుగా శుద్ధి చేసిన నూనెలు, ట్రాన్స్ ఫ్యాట్‌లు ఉంటాయి. ఇవి అనారోగ్యకరమైనవి. శుద్ధి చేసిన పిండిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. దీనివల్ల రక్తంలో చక్కెర శాతం పెరుగుతుంది. అందుకే చక్కెర రహిత బిస్కెట్లను ప్రతిరోజూ పెద్ద పరిమాణంలో తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం. మధుమేహం లేని వారు కూడా భవిష్యత్తులో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుకోవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు చక్కెర లేని బిస్కెట్లు తింటుంటే, అవి మంచిదని భావించి వాటిని అతిగా తినకూడదని అర్థం చేసుకోవడం ముఖ్యం. వైద్యులు మీ తీసుకోవడం రోజుకు ఒకటి లేదా రెండు బిస్కెట్లకు పరిమితం చేయాలని, అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ప్రతిరోజూ టీతో బిస్కెట్లు తినే అలవాటును మానుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చక్కెర లేని బిస్కెట్లు కొనుగోలు చేసేటప్పుడు, లేబుల్‌ను తప్పకుండా చదవండి. బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయబడ్డాయా లేదా గోధుమలతో తయారు చేయబడ్డాయా అని తనిఖీ చేయండి. వాటిలో మంచి ఫైబర్ కంటెంట్ ఉండాలి. మాల్టోడెక్స్‌ట్రిన్ వంటి పదార్థాలను నివారించాలి. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుందంటున్నారు వైద్యులు. అలాగే, ఉపయోగించిన కృత్రిమ స్వీటెనర్ రకాన్ని తనిఖీ చేయండి. లేబుల్ అస్పష్టంగా ఉంటే లేదా అధిక రసాయనాలను కలిగి ఉంటే, అటువంటి బిస్కెట్లను నివారించడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## స్లిమ్‌గా మార్చే సూపర్‌ఫుడ్స్..




ఈ మధ్య కాలంలో చాలా మంది స్లిమ్‌గా, అందంగా కనిపించాలని ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారు. బరువు తగ్గేందుకు జిమ్‌కు వెళ్లడం డైట్స్ ఫాలో అవ్వడం చేస్తున్నారు. మరికొందరూ హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతూ బరువు తగ్గేందుకు రకరకాల ట్రీట్‌మెంట్స్ తీసుకుంటున్నారు. కానీ చాలా మంది వీటి నుంచి పూర్తి పరిష్కారం పొందలేకపోతున్నారు. అయితే మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మీరు సులభంగా బరువుతగ్గవచని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాలీఫ్లవర్: బరువు తగ్గాలనుకునే వారికి కాలీఫ్లవర్ ఒక అద్భుతమైన ఆహారం. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందువల్ల, దీనిని అన్నానికి బదులుగా తినవచ్చు. 100 గ్రాముల కాలీఫ్లవర్‌లో దాదాపు 25 గ్రాముల కేలరీలు ఉంటాయి. దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు త్వరగా బరువు తగ్గేందుకు ఇది తోడ్పడుతుంది.

ఆపిల్స్: ఆపిల్స్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. 100 గ్రాముల ఆపిల్ లో దాదాపు 52 గ్రాముల కేలరీలు ఉంటాయి. అందువల్ల, ఇది ఆకలిని నియంత్రిస్తుంది అలాగే రోజంతా మీకు అవసరమైన శక్తిని అందిస్తుంది.

పనీర్: పనీర్‌ను సోయా పాలతో తయారు చేస్తారు. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ముఖ్యంగా కొవ్వు, కాల్షియం, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల టోఫులో దాదాపు 76 గ్రాముల కేలరీలు ఉంటాయి. ఇది కూడా మీ ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. డ్రై ఫ్రూట్స్: బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, పిస్తా, బ్రెజిల్ నట్స్ , వేరుశెనగ వంటి గింజలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. డ్రై ఫ్రూట్స్‌లో అసంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల గింజల్లో దాదాపు 550-600 కేలరీలు ఉంటాయి. అందువల్ల, బరువు తగ్గాలనుకునే వారికి అవి తగినంత పోషకాలు , శక్తిని అందిస్తాయి. బీన్స్, పప్పులు: బీన్స్ ,పప్పులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాలు. వీటిలో ముఖ్యంగా ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. 100 గ్రాముల బీన్స్, పప్పులు దాదాపు 333 కేలరీలు కలిగి ఉంటాయి. ఇవి ఆరోగ్యంతో పాటు అవసరమైన మేర బరువు తగ్గడానికి ఉపయోగపడుతాయి.

## వీటిని తిన్నారంటే ఎముకలు నుజ్జు కావడం ఖాయం!



కాల్షియం.. ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. కాల్షియం శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇది ఒంట్లో ఎముకలు, దంతాలను బలంగా ఉంచడమే కాకుండా రక్తపోటు, కండరాల నియంత్రణ, కణాల పనితీరును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఎముకలను బలహీనపరిచే కొన్ని ఆహారాలు ఉన్నాయి. ముఖ్యంగా శీతల పానీయాలను నేటి కాలంలో చిన్నా పెద్దా అందరూ ఇష్టపడతారు. అయితే ఇవి తాగడం వల్ల ఒంట్లో కాల్షియం లోపానికి కారణమవుతాయి. ఈ పానీయాలలో ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను నిరోధిస్తుంది. దీని కారణంగా ఎముకలు క్రమంగా బలహీనపడతాయి. కాబట్టి శీతల పానీయాలు తాగడం తగ్గించాలి. ఎర్ర మాంసం (మేక మటన్), ప్రాసెస్ చేసిన మాంసం (ఉదా. సాసేజ్, బేకన్, హాట్ డాగ్స్) తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సమస్యలు వస్తాయి. ఇది ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ పదార్థం శరీరంలో కాల్షియం శోషణను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఎముకల ఆరోగ్యం క్షీణిస్తుంది.

కేకులు, క్యాండీలు, కుకీలు వంటి తీపి, ప్రాసెస్ చేసిన బేకరీ ఆహారాల్లో శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలు శరీరంలో మంటను కలిగిస్తాయి. అవి ఎముకలను బలహీనపరుస్తాయి. అందుకే తీపి ఆహారాలకు దూరంగా ఉండాలి. టీలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. మీరు ఎక్కువగా టీ తాగితే మీ ఎముకల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. టీ లేదా కాఫీ అధికంగా తీసుకోవడం వల్ల ఎముకల నుంచి కాల్షియం తగ్గుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. కాబట్టి టీ, కాఫీ తాగడం తగ్గించి, నీళ్లు, ఇతర కాల్షియం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆల్కహాల్ శరీరంలో కాల్షియం శోషణను తగ్గిస్తుంది. ఇది మీ ఎముకలను బలహీనపరుస్తుంది. ఇది పెళుసు ఎముకలకు కారణమవుతుంది.

# రెడ్ ఫ్రాక్ లో అందాల సోయగాలు..




క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో భాగంగా హీరోయిన్స్ ఒకరి తర్వాత ఒకరు తమ ఇంట్లో లేదా తాము ఉండే ప్రదేశాలలో జరుపుకున్న వేడుకలకు సంబంధించిన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ వేదికగా ఒక్కొక్కరు పంచుకుంటున్నారు.. ముఖ్యంగా చాలామంది హీరోయిన్స్ ఇలా రెడ్ కలర్ దుస్తులు ధరించి తమ అందాలతో మెస్మరైజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు మరొక హీరోయిన్ కూడా తన ఇంట క్రిస్మస్ సెలబ్రేషన్స్ ను జరుపుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే రెడ్ కలర్ ఫ్రాక్ ధరించిన ఈమె.. తన అందాలతో బ్లాస్ట్ చేసింది. ముఖ్యంగా అమ్మడి అందాలు చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. పండుగ వేళ అందాల సోయగాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.ఆమె ఎవరో కాదు కన్ను గీటుతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న ప్రముఖ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్. తాజాగా తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్న ఈమె అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేస్తూ హ్యాపీ క్రిస్మస్ అంటూ క్యాప్షన్ జోడించింది. అందులో రెడ్ కలర్ ఫ్రాక్ తో అందాలతో ఆకట్టుకుంది. అలా మొత్తానికైతే ప్రియా ప్రకాష్ వారియర్ తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.1999 అక్టోబర్ 28న కేరళలోని త్రిస్సూర్ లో పుంకున్నంలో కేంద్ర ఎక్సైజ్ శాఖ ఉద్యోగి ప్రకాష్ వారియర్ అలాగే గృహిణి ప్రియ దంపతులకు జన్మించింది. సందీపని విద్యానికేతన్ లో పాఠశాల విద్యను పూర్తి చేసిన ఈమె.. 2018లో విమల కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ కోర్సులో చేరింది. ఓరు ఆధార్ లవ్ అనే సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె ఇందులో కన్ను గీటుతో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఇక ఈమె నటి మాత్రమే కాదు సింగర్ కూడా..మాణిక్య మలరాయ పూవి అనే చిత్రంలో పాట పాడి సింగర్ గా కూడా సత్తా చాటింది. ఇక 2019లో నరేష్ అయ్యర్ తో కలిసి ఫైనల్స్ చిత్రం కోసం ఒక పాట కూడా పాడింది. అలాగే అర్బాజ్ ఖాన్ తో కలిసి హిందీ చిత్రమైన శ్రీదేవి బంగ్లాలో కూడా నటించింది. ఇక 2021 లో చెక్ అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఇందులో నితిన్, రకుల్ ప్రీత్ సింగ్ లతో కలిసి తేనె పట్టుకునే అమ్మాయి పాత్రలో నటించింది.

2025లో కన్నడ చిత్రం విష్ణుప్రియలో కూడా నటించింది. ఇదే ఆమెకు తొలి కన్నడ చిత్రం కూడా కావడం గమనార్హం.లవ్ హ్యాకర్స్ అనే చిత్రంలో ప్రస్తుతం నటిస్తోంది. అలాగే మరికొన్ని ప్రాజెక్టులు ఈమె చేతిలో ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు ఇలా పండుగను పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి సెలబ్రేషన్స్ జరుపుకోవడం నిజంగా విశేషం అని చెప్పాలి.

## మాళవిక మీనన్ అద్భుతమైన రెడ్ వెల్వెట్‌లో మెరిసింది




## అనసూయ భరద్వాజ్ చీరల సేకరణ



## 2026: న్యూ ఇయర్ కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్న ఆలియా!

2026.. కొత్త ఏడాది కొత్త సినిమా కథలతో ప్రేక్షకులను మెప్పించడానికి ఎంతో మంది సెలబ్రిటీలు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా రెబల్ స్టార్ ప్రభాస్ ను మొదలుకొని నవీన్ పోలిశెట్టి వరకు.. ఇలా ఎంతోమంది యంగ్ హీరోలు తోపాటు మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, వెంకటేష్ లాంటి సీనియర్ హీరోలు కూడా తమ సినిమాలతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇకపోతే హీరోలే కాదు హీరోయిన్లు కూడా తమ సినిమాలతో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ ఏకంగా డబుల్ ట్రీట్ ఈ న్యూ ఇయర్ కి ఇవ్వడానికి సిద్ధమయ్యింది. ఆమె ఎవరో కాదు అందాలతార ఆలియా భట్.మహేష్ భట్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆలియా భట్ తన అందంతోనే కాదు నటనతో కూడా అందరిని అబ్బురపరిచింది. ముఖ్యంగా హీరో రేంజ్ లో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టేస్తూ నేషనల్ అవార్డులతో పాటు ఫిలింఫేర్ అవార్డుల కోసం అనేక ప్రశంసలు కూడా అందుకుంది ఆలియా భట్. హిందీలోనే సినిమాలు చేస్తూ అక్కడే పరిమితం కాకుండా తెలుగులో ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలలో కూడా నటించి, తెలుగు ప్రేక్షకులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉండగా కొత్త ఏడాది ఏకంగా రెండు చిత్రాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అయ్యింది.



ఇకపోతే గత ఏడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకులను అలరించిన ఆలియా భట్ ఈ ఏడాదిలో కూడా తెరపైకి రావాల్సి ఉన్నా షూటింగ్ ఆలస్యంతో పాటు ఇతర కారణాల వల్ల థియేటర్లలో ఆమె సందడి కనిపించలేదు. అలా ఈ ఏడాది ప్రేక్షకులను పలకరించని తారలలో ఒకరిగా నిలిచింది ఆలియా భట్. ముఖ్యంగా ఈమె నటించిన లవ్ అండ్ వార్, ఆల్ఫా చిత్రాలు ఈ ఏడాది విడుదల కావాల్సి ఉండగా అనుకోని కారణాలవల్ల ఈ రెండు చిత్రాలు కూడా వాయిదా పడ్డాయి. దాంతో ఈ ఏడాది ఆమె తన సినిమాలను రిలీజ్ చేయలేకపోయింది. కానీ వచ్చే ఏడాది ఒకేసారి రెండు సినిమాలతో డబుల్ ట్రీట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా ఈ ఏడాది ఒక్క సినిమాతో కూడా ప్రేక్షకులను అలరించలేకపోయినా.. వచ్చే ఏడాది ఏకంగా రెండు చిత్రాలతో మెప్పించడానికి సిద్ధం అవుతుంది. మరి ఆ చిత్రాలతో ఆలియా భట్ ఎలాంటి సక్సెస్ ను తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.సంజయ్ లీల భన్సాలీ దర్శకత్వంలో రణ్ బీర్ కపూర్, అలియా భట్ , విక్కీ కౌశల్ కాంబినేషన్లో రాబోతున్న చిత్రం లవ్ అండ్ వార్. ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ కాబోతోంది . ఇక ఈ చిత్రంతోపాటు ప్రముఖ డైరెక్టర్ శివ రావైల్ దర్శకత్వంలో ఆలియా భట్, శార్వరి, బాబీ డియోల్, హృరోషన్ , అనిల్ కపూర్ తదితరులు కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం ఆల్ఫా. ఈ సినిమా కూడా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.